ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా అంగన్‌వాడీ కేంద్రాలు

కలెక్టరేట్, ఆగస్టు 9: అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీప్రైమరీ స్కూళ్లుగా మార్చేందుకు సర్కారు సంకల్పించిందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం తీగలగుట్టపల్లి జడ్పీ స్కూల్ ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభలో పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పడమే గాకుండా మహిళల, శారీరక, మానసిక సమస్యల పరిష్కార వేదికలుగా మారాయన్నారు. శుక్రవారం సభలో భాగంగా మహిళలకు వైద్య పరీక్షలు చేస్తామని చెప్పారు. అనంతరం కలెక్టర్ మొక్కలు నాటారు. అంగన్‌వాడీలోని చిన్నారులతో ముచ్చటించారు. ఇందులో డీడబ్ల్యూవో ఎం.సరస్వతి, డీఎంహెచ్‌వో డా.సుజాత, ఒకటో డివిజన్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్, పోషణ్ అభియాన్ డీసీ నాగరాజు, చైల్డ్‌హెల్ప్‌లైన్ 1098 డీసీ సంపత్, మిషన్ శక్తి శ్రీలత, సఖీ ఇన్‌చార్జి లక్ష్మి, వైద్యాధికారులు లావణ్య, సన, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నిర్మల ఉన్నారు.

అంగన్‌వాడీలు మహిళా వికాసానికి వేదికలు

శంకరపట్నం, ఆగస్ట్ : మండలంలోని చింతలపల్లిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి నాగార్జున మాట్లాడుతూ చిన్నారులు, బాలింతలు, గర్భిణుల వికాసానికి శుక్రవారం సభలు వేదికగా మారాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది తల్లులకు అంగన్ వాడీల్లోని సేవలు, పరిసరాల పరిశుభ్రత, పోషకాహారం, రక్త హీనతపై అవగాహన కల్పించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఇందులో ఎంపీడీఓ క్రిష్ణ ప్రసాద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత, విలేజ్ ఎస్వో మొగిలయ్య, కార్యదర్శి శ్రీనివాస్, ఏఎన్ఎం సరోజన, అంగన్‌వాడీ టీచర్లు సరిత, ఆశ, మమత తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217
RENT / LEASE
★అల్గునూర్‌లో పరమిత ఐరిస్ వరల్డ్ స్కూల్ యొక్క కాంపౌండ్ గోడను ఆనుకొని 30 గుంటల కమర్షియల్ ల్యాండ్ కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331218
RENT / LEASE
★అల్గునూర్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం దగ్గర 30 ఫీట్ల రోడ్‌కు 25 గుంటల భూమిని కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331219
TO-LET
★కరీంనగర్ నుండి పెద్దపల్లికి పోయేటప్పుడు 100 ఫీట్ల త్రోవకు బొమ్మనకల్ ఫ్లైఓవర్ దగ్గర, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపుకు ఎదురుగాగల బిల్డింగ్‌లో క్రింద షట్టర్ మరియు పైన 2BHK ఫ్యామిలీ పోర్షన్ కిరాయికి ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331217
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

మానవ మనుగడకు మొక్కలే ఆధారం

- నగరం నలువైపులా లంగ్స్ బేసిన్స్
- మేయర్ యాదగిరి సునీల్ రావు
- కలెక్టర్‌తో కలిసి సిరిసిల్ల బైపాస్‌లో మొక్కలు నాటిన మేయర్

సిరిసిల్ల బైపాస్‌లో మొక్క నాటి నీరుపోస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి, మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, ఆగస్టు 9: మనిషి మనుగడకు మొక్కలే ఆధారమని కలెక్టర్ పమేలా సత్పతి, మేయర్ వై సునీల్‌రావు అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా శుక్రవారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వన మహోత్సవం నిర్వహించారు. సిరిసిల్ల బైపాస్ రోడ్డులో గల బల్దియా బ్లాక్ 6లో అధికారులు, విద్యార్థులతో కలిసి పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారు. అర్బన్ పట్టణ ప్రకృతి వనంలో పెరిగిన మొక్కలను పరిశీలించారు. వనదేవతకు పూజలు చేశారు. లోటస్ కొలనును పరిశీలించారు. రాశుల పేరిట నాటిన మొక్కలు, గులాబీ తోటను చూసి కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. ఇందుకు కృషి చేసిన మేయర్‌ను అభినందించారు. జింకల పార్కును సందర్శించారు. ఆయాచోట్ల కలెక్టర్, మేయర్ మాట్లాడుతూ నగరపాలక పాలకవర్గం ప్రత్యేక చొరవతోనే నగరంలో గ్రీనరీ పెరిగిందన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న హరితహారం, ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనంలో భాగస్వాములమయ్యామన్నారు. ప్రత్యేకంగా 10 శాతం గ్రీన్ బడ్జెట్ కేటాయింపు చేసి నగరంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి దాదాపు 45 ఎకరాల స్థలాల్లో చిట్టడవులు, పట్టణ ప్రకృతివనాలు, రాశివనాలను పెంచామని తెలిపారు. నగర ప్రజల కోసం మంచి వాతావరణం ఇచ్చే లంగ్స్ బేస్ ఏర్పాటు చేశామన్నారు . ఈ యేడు 3 లక్షల మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇందులో కార్పొరేటర్లు, సిబ్బంది ఉన్నారు.

'వీణాధరి'లో ఎన్నికల ప్రక్రియపై అవగాహన

మాక్ ఓటింగ్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

చొప్పదండి, ఆగష్టు 9: చొప్పదండి వీణాధరి ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల్లో హెడ్‌బాయ్ గా పొన్నాల సాయి, హెడ్ గర్ల్‌గా ఈడులకం టి సాత్వికను ఎన్నుకున్నారు. అనంతరం వీరిచే ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, రాజమౌళి, చంద్రశేఖర్, మధుసూదన్, వనజ, సత్యనారాయణరెడ్డి, దివ్య, సరిత, కవిత, సౌమ్య, అనూష, తేజ, సువర్ణ, లక్ష్మి మాల తదితరులు పాల్గొన్నారు.

పునర్నిర్మిస్తున్న ఆలయాల్లో పూజలు

యజ్ఞం నిర్వహిస్తున్న శ్రీహరి మౌనస్వామి

రామడుగు, ఆగష్టు9 : గోపాల్‌రావుపేటలో పునర్నిర్మిస్తున్న ఊరపోచమ్మ, నల్ల పోచమ్మ, హనుమాన్ ఆలయాల్లో రోటిగూడె శ్రీహరి మౌనస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం యజ్ఞహోమాదులతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముగ్గుపోసి, భూ మిపూజ చేశారు. ఇందులో దొనపాటి సీతారాంరెడ్డి, దాసరి రాజేందర్ రెడ్డి, ఎడవెల్లి నరేందర్‌రెడ్డి, కర్యాద హన్మంతరెడ్డి, నేరెళ్ల అంజయ్య గౌడ్, జాతీయ యువజన అవార్డీ అలువాల విష్ణు, నేచర్ యూత్ క్లబ్ అధ్యక్షుడు కాసారపు పరశురాములుగౌడ్, మోర భద్రేశం, కొలిపాక మల్లేశం, మచ్చ గంగయ్య, నిత్య జనగణ మన కమిటీ నిర్వాహకుడు ఎడవెల్లి మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో రాష్ట్రీయ బాలస్వస్థ్య ప్రోగ్రాం

చొప్పదండి, ఆగష్టు 9 : చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో శుక్రవారం రాష్ట్రీయ బాల స్వస్థ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణ, పోషకవిలువలకు సంబంధించి ఆర్‌బీఎస్‌కే వైద్య బృం దం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎత్తు, బరువులు కొలిచి కంటి చూ పు ఇతర పరీక్షలు చేశారు. బరువు తక్కువగా ఉన్న విద్యార్థులకు ఆహార నియమాలను సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బ్రహ్మానందరెడ్డి, ఆర్‌బీఎస్‌కే వైద్యులు శైలేంద్ర, ప్రతిభ, ఫార్మాసిస్టు రాజశేఖర్, ఏఎన్ఎం శారిక, స్టాఫ్‌నర్సు ప్రమీల ఉన్నారు.

ముమ్మరంగా స్వచ్ఛదనం-పచ్చదనం

కరీంనగర్ రూరల్: బొమ్మకల్‌లో మొక్కలు పంపిణీ చేస్తున్నప్రత్యేకాధికారి రాజు

జమ్మికుంట, ఆగస్టు 9: ప్రభుత్వం చేపట్టిన 'స్వచ్ఛదనం-పచ్చదనం' ఆఖరి రోజూ శుక్రవారం ముమ్మరంగా సాగింది. ఇందులో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, కమిషనర్ ఎండీ అయాజ్, వైస్ చైర్మన్ దేశిని స్వప్న-కోటి, కౌన్సిలర్లు స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల గ్రౌండ్, వావిలాల పీహెచ్‌సీలో మొక్కలు నాటారు. ఎంపీడీవో భీమేశ్, ఎంపీవో వెంకటేశ్వర్లు, వైద్యాధికారి మహోన్నత పటేల్ ఉన్నారు.

సైదాపూర్, ఆగస్టు9: మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో స్వచ్ఛదనం- పచ్చదనంలో భాగంగా అధికారులు, నాయకులు మొక్కలు నాటారు. ఇందులో ఎంపీడీవో యాదగిరి ఉన్నారు.

కరీంనగర్ రూరల్: ఆగస్టు 9: స్వచ్ఛ దనం-పచ్చదనంలో భాగంగా బొమ్మకల్‌లో సామాజిక కార్యకర్త మిడిదోడ్డి కపిల్ మాధవ్ ఆధ్వర్యంలో ప్రత్యేకాధికారి తహసీల్దార్ రాజు మొక్కలు పంపిణీ చేశారు. గోపాల్‌పూర్‌లో జరిగిన గ్రామ సభలో ఎంపీ వో జగన్‌మోహన్‌రెడ్డి పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్‌లు పురుమల్ల శ్రీనివాస్, ఊరడి మంజుల, ఆర్ఐ వాస్తవిక్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి హిదాయతుల్లా, విజయలక్ష్మి ఉన్నారు.

ఘనంగా నాగుల పంచమి వేడుకలు

కోర్టు సమీపంలోని పుట్టలో పాలుపోస్తున్న మహిళలు

కమాన్‌చౌరస్తా/ కరీంనగర్ రూరల్/ శంకరపట్నం/ రామడుగు/ చొప్పదండి/ గంగాధర/ వీణవంక/ ఆగస్టు 9 : జిల్లాలోని ఆలయాలు నాగుల పంచమి, గరుడ పంచమి, శ్రావణ తొలి శుక్రవారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు పుట్టల్లో పాలు పోసి, కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించారు. జిల్లా కోర్టు సమీపంలో వాటర్ ట్యాంక్, బొమ్మకల్, శ్రీపురం వద్ద, గిద్దెపెరుమాళ్లు, ప్రసన్నాంజనేయస్వామి, భగత్ నగర్ అయ్యప్ప, అంజనాద్రి తదితర ఆలయాల్లోని పుట్టల వద్ద భక్తుల సందడి నెలకొంది. యజ్ఞవరాహస్వామి ఆలయంలో సప్తపద అనంతనాగేంద్రస్వామికి, గరుడాళ్వార్కు అభిషేక అర్చనలు, మహాలక్ష్మీ అమ్మవారికి అభిషేకం, సామూహిక కుంకుమార్చన, సాయంత్రం సువర్ణ పుష్పార్చన చేశారు. చైతన్యపురి మహాశక్తి ఆలయంలో నాగేంద్రస్వామి విగ్రహానికి అభిషేక అర్చనలు చేశారు. బొమ్మకల్ కృష్ణానగర్ రాహుకేతు సహిత సంతానప్రద నాగేంద్రస్వామికి మహాభిషేకం, పూజలు జరిగాయి. అశోక్‌నగర్ మళయాళ సద్గురు గీతామందిరంలో జరిగిన కోటి కుంకుమార్చన నిర్వహించారు.

శుక్రవారం సభలు

తిమ్మాపూర్ రూరల్,ఆగస్టు9: మండలంలోని పోలంపల్లి, ఇందిరానగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక సీమంతాలు, అన్నప్రాసన నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శ్రీలత, పద్మ, వైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు, పలు శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని యువతి మృతి

శంకరపట్నం, ఆగస్టు 9: కేశవపట్నం పోలీస్‌స్టేషన్ సమీపంలో శుక్రవారం రాత్రి ప్రధాన రహదారిపై ప్రమాదం జరిగింది. గుర్తు తెలియని వాహనం ఢీకొని దాదాపు 16 సంవత్సరాల వయస్సు కలిగిన ఓ గుర్తు తెలియని యువతి మృతిచెందిందని కేశవపట్నం ఎస్ఐ కొత్తపల్లి రవి తెలిపారు. సదరు యువతి మతిస్థితిమతం కోల్పోయి కొన్నిరోజులుగా ఇక్కడ తిరుగుతున్నట్లు వెల్లడించారు. కేశవపట్నం కార్యదర్శి నర్సయ్య ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆర్టీసీ బస్సు-బైక్ ఢీ

శంకరపట్నం, ఆగస్ట్ 9 : మండలంలోని తాడికల్ ప్రధాన రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ మండలం పర్లపల్లికి చెందిన ఎనుగుల శ్రీనివాస్ బైక్‌ను కరీంనగర్ నుంచి వరంగల్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి.

లా కాలేజీలో క్రీడా పోటీలు

కొత్తపల్లి, ఆగస్టు 9 :స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జస్టిస్ కుమారయ్య లా కాలేజీలో న్యాయ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ప్రిన్సిపాల్ డాక్టర్ జలజ ప్రారంభించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సత్తయ్య, వీర సుందర్, భార్గవ్, నాగ మల్లేశ్వరి ఉన్నారు.

రైతులకు శిక్షణ

కొత్తపల్లి, ఆగస్టు 9: రాష్ట్ర వ్యవసాయ విద్యాలయ పరిశోధన స్థానం కరీంనగర్ ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన నాగులమల్యాల లోని బద్దిపల్లి రైతు వేదికలో శుక్రవారం రైతులకు శిక్షణ ఇచ్చారు. దత్తత గ్రామ ఇన్‌చార్జి ఉషారాణి మక్కలో యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త మధుకర్‌రావు వరిలో తడి పొడి పద్ధతిలో సాగు వివరాలు తెలియజేశారు. ఏరువాక కేంద్రం కరీంనగర్ సమన్వయకర్త డా మదన్‌మోహన్‌రెడ్డి పత్తిలో చీడ పీడల నివారణను వివరించారు. ఉద్యాన శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ భవ్య హైడ్రోపోనిక్స్ గురించి వివరించారు.

నేత్రవైద్య శిబిరం

కొత్తపల్లి, ఆగస్టు 9: మెహర్‌నగర్‌లోని వింధ్యావ్యాలీ స్కూల్‌లో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్‌ఈహెచ్ సూపర్ స్పెషాలిటీ కంటి దవాఖాన వైద్యులు విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. ప్రిన్సిపాల్ జీ ప్రశాంత్, చైర్మన్ రామవరం లక్ష్మీ ప్రకాశ్‌రావు, వైస్ చైర్మన్ రామవరం పృథ్వీరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు అష్టావధానం

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 9 : తెలుగు పద్య కవితా సదస్సు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 4.30 గంటల నుంచి భగత్‌నగర్ అద్వైత ఇంటర్నేషనల్ స్కూల్‌లో సంస్కృతాంధ్ర, ద్రావిడ, జ్యోతిష, వాస్తు పండితు డు గోవర్ధన రాఘవాచార్యుల సృత్యర్థం సాహితీవేత్త, అవధాని డాక్టర్ గంధ్ర లక్ష్మణరావు అవధానం ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు రామక విఠలశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్‌లాల్, అతిథులుగా వివేకానంద చైర్మన్ కొమురయ్య, సర్వవైదిక సంస్థానం ట్రస్టు ఉపకులపతి శ్రీభాష్యం వరప్రసాద్ హాజరవుతారని పేర్కొన్నారు.

విద్యార్థులకు అవగాహన

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 9: డాక్టర్ స్ట్రీట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హిరోషిమా, నాగసాకిపై అణు బాంబుదాడి, రెండో ప్రపంచ యుద్ధం గురించి లయన్స్ క్లబ్ మంకమ్మతోట ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందించారు. బూర్ల విద్యాసాగర్, అంబటి రవీందర్ రాజు, పాత విశ్వనాథం, జిల్లా కృష్ణమూర్తి, జే శంకరయ్య, కృష్ణ గోపాల్ పాల్గొన్నారు.

పునఃసమీక్షించాలి

తిమ్మాపూర్,ఆగస్టు9: ఎస్సీ వర్గీకరణ తీర్పును సుప్రీం కోర్టు పునఃసమీక్షించాలని కరీంనగర్ జిల్లా మాలమహానాడు నాయకులు సుప్రీంకోర్టు ఎదుట శుక్రవారం నిరసన తెలిపారు. వర్గీకరణతో మాలలకు అన్యాయం జరుగుతుందని చెప్పారు.

మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

15 నుంచి రెండు లక్షల రుణమాఫీ

- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి, ఆగస్టు 9: ఆగస్టు 15 నుంచి ప్రభుత్వం రైతులకు రూ. 2లక్షల పంట రుణాలను మాఫీ చేస్తుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని ఇందుర్తి, ముదిమాణిక్యం రైతువేదికల్లో రైతులు, మహిళా సంఘ సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏదేని కారణాలతో రుణమాఫీ కినివారు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాల్లోని 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు గ్యాస్ రానివారు వివరాలు మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. రైతులు వరితో పాటు ప్రత్యామ్నాయ పంటలైన మక్కజొన్న, పత్తి తదితర పంటలు వేయాలని సూచించారు. పాడి పరిశ్రమపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మహిళలకు స్త్రీ శక్తి పథకాలను ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. ఉపాధి హామీలో భాగంగా పంట పొలాల చదును, రోడ్డు వేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. అనంతరం స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా ఆయా గ్రామాల్లో మంత్రి మొక్కలు నాటారు. ఇందుర్తిలో బస్టాండ్ నుంచి రైతు వేదిక వరకు బైక్ ర్యాలీగా మంత్రి వేదిక వద్దకు వచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, తహసీల్దార్ ముద్దసాని రమేశ్, ఎంపీడీవో ఖాజా మొయినుద్దీన్, ఏవో రంజిత్ కుమార్, సౌజన్య, సతీష్ నాయకులు కంది తిరుపతిరెడ్డి, గీకురు రవీందర్, చిట్టిమల్ల రవీందర్, ప్రవీణ్‌కుమార్, నరేందర్, విష్ణుమాచారి పాల్గొన్నారు.

భావితరాల మేలు కోసం మొక్కలు నాటాలి

- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

కమాన్‌చౌరస్తా: ఎమ్మెల్యేను సత్కరించిన అల్గునూర్ స్కూల్ విద్యార్థులు, టీచర్లు

మానకొండూర్ రూరల్,ఆగష్టు 9: భావితరాల మేలు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం గట్టుదుద్దెనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 75వ వనమహోత్సవాన్ని జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ తీసి మొక్కలు నాటారు. వీరి వెంట అటవీ శాఖ అధికారులు, నాయబ్ తహసీల్దార్ సమ్మయ్య ఉన్నారు.

సైన్స్ ల్యాబ్‌కు భూమిపూజ

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 9 : కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అల్గునూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్మించనున్న సైన్స్ ల్యాబ్‌కు ఎమ్మెల్యే కవ్వంపల్లి శుక్రవారం భూమి పూజ చేశారు. ఇటీవల ముప్పై వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వడమే కాక పాఠశాలలకు ఉచిత విద్యుత్, స్కావెంజర్ ఏర్పాటు, అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట నిధుల మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తూ, పాఠశాల తరపున ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అంతకు ముందు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఏ పరశురాములు, ఉపాధ్యాయులు టీ చంద్రశేఖర్, కాసు మహేందర్ రాజు, కే రజిత, పీ నిర్మల, సీమ, ఏ అంజమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదాతల సహకారంతోనే అభివృద్ధి

మాట్లాడుతున్న అన్వేశ్‌రెడ్డి

మానకొండూర్ రూరల్, ఆగష్టు 9: అన్నదాతల సహకారంతోనే తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ అభివృది సాధ్యమని కార్పొరేషన్ వైర్మన్ సుంకెట అన్వేశ్‌రెడ్డి అన్నారు. మానకొండూర్ మండలం కొండపల్కలలో శుక్రవారం విత్తన ఉత్పత్తి రైతుల సంఘం అధ్యక్షుడు కంది వీరా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. విత్తనాలు ఉత్పత్తి చేస్తున్న రైతులకు సంస్థ తొందరగా డబ్బులు చెల్లించాలని, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి, నూతన గోడౌన్లు నిర్మించి, అధునాతన యంత్రాలతో పాటు విత్తన సబ్సిడీ, ప్రైవేటు కంపెనీలకు దీటుగా మార్కెంటింగ్ చేయాలని, 10 కేజీల విత్తన బ్యాగులను సైతం తయారు చేయాలని రైతులు చైర్మన్‌కు విన్నవించారు. అనంతరం రైతులతో కలిసి వెల్దిలో నూతన గోడౌన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. వీరి వెంట రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ప్రొడక్షన్ మేనేజర్ సంధ్యారాణి, మార్కెటింగ్ మేనేజర్ ఆదినారాయణరెడ్డి, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ వినయ్, కరీంనగర్ జిల్లా ఆర్ఎం శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

వెలిచాల చిన్నచెరువు మత్తడివద్ద గంగమ్మతల్లికి పూజచేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అలుగులు దూకిన వెలిచాల చెరువులు

రామడుగు, ఆగష్టు 9: భారీ వర్షాలు కురువకపోయిన.. పైనుంచి వరదనీరు రాకపోయినా నేడు వెలిచాల చెరువులు అలుగులు దూకుతున్నాయి. కేటీఆర్ సవాల్‌తో దిగొచ్చిన రాష్ట్ర సర్కారు ఎల్లంపల్లి నుంచి జలాలను ఎత్తిపోస్తూ మధ్యమానేరుకు తరలిస్తున్నది. ఇందులో భాగంగా ఎల్లపల్లి నుంచి నందిమేడారం నంది రిజర్వాయర్‌కు, అక్కడి నుంచి రామడుగు మండలం గాయత్రీ పంప్‌హౌస్ బాహుబలి మోటర్ల ద్వారా గంగా జలాలను ఎత్తిపోస్తూ వరదకాలువ ద్వారా నీటిని మధ్యమానేరుకు తరలిస్తున్నారు. కాగా కొన్నేండ్ల క్రితం రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వేంకటేశ్వరరావు సహకారంతో గత ప్రభుత్వం తాడిజెర్రివద్ద వరదకాలువకు తూమును ఏర్పాటు చేసింది. తాడిజెర్రి నుంచి నేరుగా గంగాధర మండలం గట్టుబూత్కూర్ చెరువులోకి చేరి అక్కడి నుంచి మత్తడి ద్వారా రామడుగు మండలం వెలిచాల పెద్ద చెరువు, చిన్నచెరువుకు చేరేలా కాలువ తవ్వించారు. కాగా గతనెల 27న గాయత్రీ పంప్‌హౌస్‌లో ఎత్తిపోతలు ప్రారంభం కాగా వరదకాలువ ద్వారా గట్టుబూత్కూర్, వెలిచాల, వెదిర చెరువుల్లోకి నీరు చేరి అలుగులు దూకుతున్నాయి. ఈ సందర్భంగా వెలిచాల చిన్న చెరువు మత్తడివద్ద బీఆర్ఎస్ నాయకులు గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా సభ్యుడు వీర్ల సంజీవరావు, నాయకులు పెరుమాండ్ల శ్రీనివాస్, ఎల్లమ్మల నర్సింహరాజు ఉన్నారు.

బాల్యమిత్రుల ఔదార్యం

ఆరిఫ్ కుటుంబానికి నగదు అందిస్తున్న మిత్రులు

వీణవంక, ఆగష్టు 9: బాల్యమిత్రులు ఔదార్యాన్ని చాటారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న మిత్రుల కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనందించారు. వీణవంకకు చెందిన ఎండీ ఆరీఫ్, రామకృష్ణాపూర్‌కు చెందిన రమేశ్ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. వీరికి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000-01 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు చెరో రూ. 5 వేల చొప్పున అందజేశారు. కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు అమృత, ప్రభాకర్, ముజామిల్, పూర్ణచందర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

సైదాపూర్, ఆగస్టు 9: అభివృద్ధి పనులపై ఎంపీడీవో ఆఫీసులో శుక్రవారం ఆర్డీవో రమేశ్‌బాబు ప్రత్యేకాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. గడువులోగా పూర్తి చేయాలని నిర్దేశించారు. ఇందులో మండలప్రత్యేకాధిక